క్లుప్తంగా

మొక్కలు నాటాలి


ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, స్థానికులు

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని పైలాన్‌పార్కులో గురువారం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తే మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కామిశెట్టి శైలజభాస్కర్, ఎండి.బాబాషరీఫ్, సుల్తాన్ రాజు, కొరగోని లింగస్వామి, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, స్థానికులు కాసోజు గోవర్ధనాచారి, బొడిగె బాలకృష్ణ, గుర్రం వెంకటేశం పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : రాష్ట్ర ఇంటర్మీడియట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య, నారాయణ పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కరపత్రం ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు పట్టణ కేంద్రంలోని దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన కరపత్రికను గురువారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలుపుల హరినాథ్, అర్చకులు రంగన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, కౌన్సిలర్లు బేతి రాములు, సంగు భూపతి, బీజేపీ జిల్లా నాయకులు తునికి దశరథ, పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి నరసింహులు పాల్గొన్నారు.

కూరెళ్ల పాల సంఘం చైర్మన్‌గా మోతె పిచ్చిరెడ్డి


పాల సంఘం డైరెక్టర్లతో మోతె పిచ్చిరెడ్డి

ఆత్మకూరు(ఎం) : కూరెళ్ల పాల సంఘం ఎన్నికలను గురువారం నిర్వహించారు. పాల సంఘంగా చైర్మన్‌గా మోతె పిచ్చిరెడ్డి, డైరెక్టర్‌లుగా కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, భాషబోయిన కేతమ్మ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి భాషబోయిన పాపయ్య పాల్గొన్నారు.

నీట్‌లో విద్యార్థి ప్రతిభ


భార్గవ్‌రాజ్

రాజాపేట : ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన రంగ నర్సింహులు, భాగ్య కుమారుడు రంగ భార్గవ్ రాజ్ 626 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. భార్గవ్ రాజ్‌ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థికి అభినందన

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన ఒగ్గు కీర్తిసాయి కీర్తిసాయి ఎంసెట్ లో 2046 ర్యాంకు సాధించగా నీట్ ఫలితాల్లో 554 మార్కులు సాధించి పట్ల హర్షం వ్యక్తం చేస్తు పలువురు గ్రామస్తులు గురువారం ఆయనను అభినదించారు. అభినందించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత


మోత్కూరు : చెక్కు అందజేస్తున్న వాట్సాప్ గ్రూప్ సభ్యులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన ఆలకుంట్ల రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కాగా మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు దాతల సహకారంతో సమకూర్చిన రూ.35500 చెక్కును మోత్కూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గనగాని నర్సింహ్మ, రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్‌లు గురువారం బాధితురాలి భర్త రాజుకు అందజేశారు. కార్యక్రమంలో గ్రూపు ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, మెట్టు మంగేష్, కోమటి మత్స్యగిరి, మొరిగాల శ్రీను, మొగుళ్లపల్లి సోమయ్య, ఎడ్ల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, తమ్మినేని శ్రీనివాస్‌రావు, కొణతం నరేందర్‌రెడ్డి, జక్కా మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రానికి చెందిన నిరుపేద పోడూరి మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి గ్రామస్తులు గురువారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఏకస్వామి, బక్కయ్య, ఖాసీమ్, శేఖర్, గౌస్, ఉస్మాన్, రమేష్, ప్రవీణ్, మహేష్, అనిల్‌కుమార్, వెంకటస్వామి పాల్గొన్నారు.

మత్తడికి మరమ్మతులు కరువు

- రెండేళ్ల క్రితం ధ్వంసమైన కుర్రారం చెరువు అలుగు
- గతేడాది చెరువు నిండి వృథాగా పోయిన నీరు
- ఇప్పటివరకు చేపట్టని మరమ్మతులు
- ఆందోళన చెందుతున్న రైతులు


పూర్తిగా ధ్వంసమైన కుర్రారం చెరువు అలుగు

రాజాపేట : మండలంలోని కుర్రారం చెరువు మత్తడికి మరమ్మతులు కరువయ్యాయి. రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి మత్తడి పూర్తిగా ధ్వంసమైంది. అలుగు రాళ్లు కొట్టుకుపోయాయి. దీంతో చెర్వులోకి చేరిన నీరంతా వృథాగాపోయింది. అప్పటి నుంచి ధ్వంసమైన అలుగుకు మరమ్మతులు చేపట్టకపోవడంతో గతేడాది సైతం చెరువు నిండి నీరంతా వృథాగా పోయింది. దీంతో చెరువులో నీరు నిలువలేకుండాపోతుండడంతో భూగర్భ జల మట్టం తగ్గిపోతుందని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. మత్తడి కూలి రెండేళ్లు గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

5వేల ఎకరాలు సాగు..

మండలంలోనే కుర్రారం గ్రామ ఊర చెరువు పెద్దది. చెర్వు శిఖం సుమారు 70 నుంచి 80 ఎకరాల విస్తీర్ణం ఉండగా మత్తడి పొడవు సుమారు 30 మీటర్లు ఉంటుంది. ఈ చెరువు నిండితే 8 నుంచి 10 గ్రామాల పరిధిలో 5వేల ఎకరాలు సాగవుతుంది.

చెరువు కట్ట అంతంత మాత్రమే..

చెరువు కట్ట సైతం పటిష్టంగా లేదు. 2010లో కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి కట్టకు బుంగలు పడ్డాయి. కట్టకు పడి బుంగలను కొన్ని సంవత్సరాల పాటు పూడ్చకుండా ఉండడంతో అప్పట్లో ప్రతీ యేటా చెరువులోకి చేరిన నీరంతా వృథాగాపోయేది. అనంతరం 2012 -2013లో కట్ట నిర్మాణం కోసం రూ. 1కోటి 80లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో చెరువు కట్టకు తాత్కాలిక మరమ్మతులు చేశారు. ఇదిలా ఉండగా చెరువు శిఖం భూమి సుమారు 80 ఎకరాల వరకు ఉండగా ఇందులో కొందరు శిఖం భూమిని కబ్జా చేసి దున్నకాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చెరువు మత్తడికి మరమ్మతులు చేపట్టడంతో పాటు చెరువు శిఖం భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

భూగర్భ జలాలు తగ్గిపోయాయి

గ్రామంలోని చెరువు మత్తడి పూర్తిగా ధ్వంసమై రెండేళ్లు అవుతుంది. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతేడాది కూడా చెరువు నిండి నీరంతా వృథాగా పోయింది. చెరువులో నీరు నిలువ ఉండకపోవడంతో గ్రామంలో భూగర్భ జలాలు తగ్గాయి. వర్షాకాలం సమీపిస్తున్న ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టలేదు. అధికారుల, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే చెరువు మత్తడికి మరమ్మతులు చేయాలని కోరుతున్నాం.



– గొల్లపల్లి చంద్రమౌళి, రైతు, కుర్రారం

ప్రతిపాదనలు పంపాం

మండలంలోని కుర్రారం గ్రామ ఊరచెర్వు మత్తడి తెగిపోయి ప్రతి యేటా నీరు వృధా పోతుంది. కుర్రారం చెరువు మత్తడి నిర్మాణం కోసం ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే వెంటనే టెండర్లు కాల్ ఫర్ చేసి మరమ్మతులు చేపడతాం.

– విజయ్, ఐబీ ఏఈ, రాజాపేట

రైతులకు సకాలంలో విత్తనాలు అందజేస్తాం


మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి

యాదగిరిగుట్ట: రైతులకు సకాలంలో విత్తనాలను అందజేస్తామని యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి అన్నారు. పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్ట పీఏసీఎస్ పరిధిలో ఒక లక్ష 32వేల బ్యాగుల ధ్యానం కొనుగోలు చేశామని తెలిపారు. 90శాతం రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. రూ. 66లక్షల అంచన వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న పీఏసీఎస్ భవనం పనులు శరవేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సొసైటీలో రుణం తీసుకుని అకాల మరణం పొందిన రైతుల కుటుంబాలకు గతంలో రూ. 10 వేలు ఆర్థికసాయం చేశామన్నారు. దీనిని రూ. 20వేలకు పెంచుతూ తీర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు కంబాల మల్లేష్; దీరావత్ రమేష్, బత్తిని రామకృష్ణ, మేకల రాజు, కిష్టయ్య, హేలేందర్‌రెడ్డి, బొడ్డు కవిత, గంధమల్ల రమాదేవి, లలితా, శిఖ సుశీల, మాజీ సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన లింగస్వామికి మంజూరైన రూ. 2.30 లక్షల ఎల్‌ఓసీని గురువారం ఆయన బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్యగౌడ్, మాజీఉపసర్పంచ్ జింక జంగయ్య, రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా కన్వీనర్ గునిగంటి రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి తోట శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చ కృష్ణ, చెక్క ముత్యాలు, చెక్క జ్యోతిర్మయి జగన్, చిన్నలచ్చి లింగస్వామి, మునుకుంట్ల నరేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ


కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి

చౌటుప్పల్ : పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శతకోటి ప్రాణకోటి ఆరోగ్యంగా జీవనం సాగించాలంటే పర్యావరణం బాగుండాలన్నారు. ప్రస్తుతం రోజురోజుకు దెబ్బతింటున్న పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఏమాత్రం ముందు చూపు లేకుండా దశాబ్దాలనాటి చెట్లను నరికివేయడం ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ నరేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, ప్రతినిధులు తాడూరి పరమేష్, పడమటి మహిపాల్‌రెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, బడుగు శ్రీకాంత్, ఖయ్యూంపాష, శ్రీశైలం, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి


మోత్కూరు : ప్రతిజ్ఞ చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

భువనగిరి రూరల్ : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ గురువారం మండలంలోని పలుగ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

రామన్నపేట : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ గురువారం మండలంలోని పలు గ్రామాల్లో బాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు, విద్యాబోధనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు గవ్వా జ్యోతీ, శ్రీనివాసరెడ్డి బాసరాజు యాదగిరి, సత్తిరెడ్డి, కుమారస్వామి, ఆర్. నాగేష్, ప్రద్యుమ్నాచారి, జాన్ అఫ్జన్, తిరుమల్‌రెడ్డి, ఆనందరావు, నిర్మల, విజయ వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలో నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ నిరంజన్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బడిబాట సమీక్ష సమావేశంలో మాట్లాడారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ షఫీయొద్దీన్, ఎంపీఓ పద్మావతి, వివిధ శాఖల అధికారులు దొడ్డి స్వామి, పక్కీరయ్య, గిరి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంట మారయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అండెం శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ చైర్మన్ రణమల్ల శ్రీమతమ్మ, ఉపాధ్యాయులు ఎస్.పారిజాత, సి.హెచ్.దుర్గాభవాని, ఎస్.క్రాంతి, ఆశాబేగం, పురుగుల రాములు, జంపాల రాజు, శ్రీధర్, కమిటీ సభ్యులు పావని, సరిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని దత్తప్ప గూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలల్లో గురువారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడి బాటపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, బత్తిని రామకృష్ణ, గడిగల మురళీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ దబ్బెటి శైలజ, పబ్బు అరుణ, మహిళా సంఘం అధ్యక్షులు తాడిగల లింగమ్మ, ఏపీఎం వెంకటేశ్వర్లు, హరిబాబు పాల్గొన్నారు.


భువనగిరి రూరల్ : బస్వాపురంలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు


రామన్నపేట : సిరిపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న పాటశాల ఉపాధ్యాయులు


గుండాల : పెద్దపడిశాలలో..

ఆలేరు ప్రజలకు సేవకుడిగా ఉంటా : ప్రభుత్వ విప్


యాదగిరిగుట్ట రూరల్ : వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆలేరు ప్రజలకు ఎల్లప్పుడూ సేవకుడిగా ఉండి పనిచేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని సైదాపురం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, వెంకట్ రెడ్డి, శిఖ ఉపేందర్ పాల్గొన్నారు.

ఆలేరు ప్రజల రుణం తీర్చుకోలేనిది

యాదగిరిగుట్ట: ఆలేరు ప్రజల రుణం తీర్చుకోలేనిదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆయన జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలో కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కట్ చేశారు. అదేవిధంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, గాయకుడు నర్సిరెడ్డి లు కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్, ఈరసరపు యాదగిరి, భరత్‌గౌడ్, బాలరాజుగౌడ్, భిక్షపతిగౌడ్ బీర్ల శంకర్, పద్మ, ఉపేందర్‌రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, డీఎల్‌డీఏ మాజీ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, మోతె పూలమ్మ, అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మల్లేశంగౌడ్, సిద్దులు, తండ శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను గురువారం గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు రాంజీనాయక్, కురుమ సంఘం ఆధ్వర్యంల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, రేణుక, సురేందర్‌రెడ్డి, వీరేశం, పెంటయ్య గౌడ్, బొంత సుధాకర్, నరేష్, జూకంటి ప్రవీణ్, వస్పరి సుధాకర్, కేదారి, శ్రీశైలం పాల్గొన్నారు.

బొమ్మలరామారం (తుర్కపల్లి) : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు సూధన్ రెడ్డి, శంకర్ నాయక్, నర్సింహులు, చైతన్య, రఘు, భాస్కర్ నాయక్, రాజయ్య భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తత్తరి గిరి ప్రసాద్ తన రక్తంతో డిజిటల్ యంత్రం ద్వారా చిత్రికరించిన బీర్ల ఐలయ్య చిత్రపటాన్ని గురువారం ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో ముకుంద్ రెడ్డి, మహేష్ ఉన్నారు.

రామన్నపేట : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఐఎన్‌టీయూసీ జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు తాటిపాముల లింగస్వామిగౌడ్, కార్యదర్శి కిరణ్‌కుమార్‌లు గురువారం యాదగిరిగుట్టలో కలిశారు. వారివెంట తాటిపాముల శ్రీకాంత్ ఉన్నారు.

బొమ్మలరామారం : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేష్, శ్రీరాములు, భగవంతరెడ్డి ,జంగారెడ్డి, సునీత, బండ వెంకటేష్, కృష్ణారెడ్డి, గిరి ప్రసాద్, లింగం పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ద్యాప కృష్ణారెడ్డి, ఎ.రాంరెడ్డి, దశరథగుప్తా, సరితాదేవి, సంగి వేణుగోపాల్, రామచంద్రయ్య, దార సైదులు, గోపాల్‌దాస్ రాములు, ప్రకాష్ పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి


స్టాక్ రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ దేవ్‌సింగ్

రామన్నపేట : లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏడీఏ బి.దేవ్‌సింగ్ అన్నారు. గురువారం రామన్నపేట, కక్కిరేణి, మునిపంపుల, ఎన్నారం గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. రికార్డులను స్టాక్‌ను లేబుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేలు రకం విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. నిబంధనలు పాటించకుంటే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయనవెంట వ్యవసాయాధికారి పద్మజ, వ్యవసాయ విస్తరణాధికారులు తదితరులు ఉన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ ఎండీకి వినతి

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామానికి కుషాయిగూడ డిపో నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్‌టీసీ ఎండీ సజ్జనార్‌కు గురువారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌టీసీ ఎండి సానుకూలంగా స్పదించినట్లు ఆయన తెలిపారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మోత్కూరు : సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర మెసేంజర్ల యూనియన్ అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు వెంటనే పదవీ విరమణ పొందాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం బాధాకరమన్నారు. పదవీ విరమణ పొందిన వారికి తక్షణమే ప్రయోజనాలు కల్పించాలన్నారు.

21న పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలు


సమావేశంలో మాట్లాడుతున్న గోలి శ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలు ఈ నెల 21న నిర్వహించనున్నట్లు జిల్లా సహకార ఆడిట్ అధికారి, డిప్యూటీ రిజిస్ట్రార్, ఎన్నికల అధికారి గోలి శ్రీనివాస్ తెలిపారు. గురువారం పట్టణకేంద్రంలోని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రధానకార్యాలయంలో బ్యాంకు ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 13వ వరకు బ్యాంకు ప్రధానకార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ, 14న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ, సాయంత్రం పోటీలో ఉండే అభ్యర్థులకు గుర్తుల కేటాయిస్తామని తెలిపారు. ఈ నెల 21న పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్‌లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్యాంకు పాలకవర్గంలో మొత్తం 9 డైరెక్టర్ల స్థానాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో ఎస్సీ, ఎస్టీకి 1, మహిళలకు 2, మిగిలిన 6 జనరల్ కేటగిరీకి రిజర్వు చేయబడిందని తెలిపారు. బ్యాంకులో మొత్తం 2301 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోటీ చేసే ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు రూ.1000లు, బీసీ అభ్యర్థులకు రూ. 2వేలు, జనరల్ అభ్యర్థులకు రూ. 4వేలు నామినేషన్ రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు తమ కులధృవీకరణ పత్రాన్ని నామినేషన్‌పత్రానికి జతపర్చాలన్నారు. ఎన్నికల అనంతరం అదేరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలను ప్రకటిస్తామన్నారు. సమావేశంలో బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుట్టిపాముల శ్రీనివాస రాజు, మండల కార్యదర్శి కనకయ్య, రైతు సంఘం నాయకులు ఆంజనేయులు, పరశురాములు, కిష్టయ్య, పూలమ్మ, నాగమణి, బాలమణి, రవి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పండ్లు,గుడ్లు పంపిణీ

వలిగొండ: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని క్రీడా మైదానంలో వేసవి శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బొడిగె మధు బాబు గురువారం పండ్లు,గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్,సుంకోజు భాస్కర్ , పోలేపాక బిక్షపతి, మైసోళ్ల శ్రీకాంత్, దయ్యాల వెంకటేష్, పల్లెర్ల నరేష్, పోలే పాక శ్రీను, సందీప్, పోలేపాక సాయి కుమార్, మత్స్యగిరి, రజిని, సాయి,రాకేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

భువనగిరిటౌన్ : ఆలేరు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య గురువారం కలెక్టర్ హనుమంతు కే. జెండగేకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద వరద నీరు పోకుండా ఉండడంతో ఇళ్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారని వినతిపత్రంలో కోరారు.

బండ కమలమ్మకు నివాళి

రామన్నపేట :సిరిపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్‌రెడ్డి తల్లి కమలమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట నాయకులు ఎడ్ల మహేందర్‌రెడ్డి, వేమవరపు సుధీర్‌బాబు, పోచబోయిన మల్లేశం, పున్న వెంకటేశం, దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి స్కాలర్ షిప్ అందజేత

చౌటుప్పల్ : ఎస్‌బీఐ ఇటీవల నిర్వహించిన స్కాలర్‌షిప్ అర్హత పరీక్షలో చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకులానికి చెందిన 2023-24విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థిని బొమ్మిరెడ్డి హర్షితారెడ్డి టాపర్‌గా నిలిచింది. గురువారం విద్యార్థిని ఖాతాలో స్కాలర్‌షిప్ రూ.20వేలను జమ చేశారు. విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ అభినందించారు.

శబరిమలలో ఇబ్బందులు కలుగకుండా చూడాలి

భువనగిరి రూరల్ : కేరళ రాష్ట్రంలోని శబరిమలకు వెళ్లే తెలంగాణ రాష్ట్ర అయ్యప్ప భక్తులకు ఇబ్బందులు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ఐక్యవేదిక నాయకుడు నాయిని బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వడాయిగూడెంలో గల సురేంద్రపురిలో తెలంగాణ అయ్యప్ప ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురుస్వాముల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అయ్యప్ప మాల వేసుకుని ఏటా లక్షలాది మంది శబరిమలకు వెళ్తున్నా అక్కడ కనీస వసతులు మంచినీరు, ఆహారం, వైద్య సహాయం అందక ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు..కేరళ ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో రాధాకృష్ణ గురుస్వామి, ప్రేమ్‌గాంధీ గురుస్వామి, వైఎల్ఎన్ఎస్ వాసవీ సత్రం అధ్యక్షుడు ఐత రాములు, గురుస్వాములు చీడ విజయ్‌కుమార్, పెండెం శ్రీనివాస్, చీకటిమల్ల రాములు, దాసోజు విశ్వరూపం, రాంపల్లి చంద్రం, ఏదులబాద్ కృష్ణప్రకాష్ గురుస్వామి, శివశంకర్, కల్లెం వెంకటేశ్, ప్రకాష్, రమణ, ఎన్‌వీడీ నాగేశ్వర్ రావు, రచ్చ ప్రభాకర్, సురేష్‌రెడ్డి, ఆనంద్ పలువురు అయప్పమాలదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీల అడ్డగింత

ఆత్మకూరు(ఎం) : బిక్కేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే అనుమానంతో ఆత్మకూరు (ఎం) గ్రామస్తులు గురువారం మూడు లారీలను అడ్డగించారు. వివరాల ప్రకారం.. ఆత్మకూరు(ఎం) -కొరటికల్ మధ్య గల బిక్కేరువాగు నుంచి 5లారీలతో ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో సాగుభావిమైసమ్మ దేవాలయం వద్ద గ్రామస్తులు రెండు వెళ్లి పోగా మూడు లారీలను అడ్డగించారు. అనంతరం ఎస్ఐ నాగరాజుకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన వాటికి అనుమతి ఉందంటూ తెలిపారు. అదే విధంగా తహసీల్దార్ రవికుమార్‌కు సమాచారం ఇవ్వడంతో తాను పదిరోజుల నుంచి సెలవుల్లో ఉన్నానని ఎటువంటి విషయం తెలియదన్నారు. చివరగా డీటీ షఫీయోద్దీన్ దృష్టికి తీసుకపోగా సంఘటన స్థలానికి వస్తానని చెప్పి సుమారు గంట సేపు రాకపోవడంతో ఇసుక లారీలను తహసీల్దార్ కార్యాలయానికి తీసుకొస్తుండగా స్థానిక రాజకీయ నాయకులు జోక్యం చేసుకుని లారీలను అక్కడి నుంచి పంపించారు.